నేటి దినపత్రిక
సూర్య
బుధవారం 07
ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఆత్మకూరులో బిసిల ఆశలు అడియాసలేనా !

## - జిల్లాలో టిక్కెట్లలో బిసి కార్డు లేనట్లేనా !!



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో రాజకీయ ప్రాధాన్యత పొందాలని భావించే బిసిల ఆశలు నెరవేరేలా లేవని ఎప్పటికప్పుడు నిరుత్సాహపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయాల్లో బలహీనవర్గాలకు ఏమైనా అవకాశం లభిసుస్తుందా అని ఎదురు చూడడం, ఛాన్స్ దొరకకపోవడం, తదుపరి ఈనియోజకవర్గంలో బిసిలకు ఏమైనా నామినేటెడ్ పోస్టులు లభించగలవని ఆశపడడం, నిరాశ చెందడం పరిపాటిగా మారింది. 2004 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈనియోజకవర్గంలోని బిసిలు ఆత్మకూరు ఎమ్మెల్యే టిక్కెట్ లభించగలదని ఆశపడ్డారు. రాకపోగా 2009లోనైనా లభిస్తుందని ఆశించారు. కానీ ఆ ఎన్నికల్లో ప్రజారాజ్యం తరపున ముస్లింలకు టిక్కెట్ లభించింది. కానీ ముస్లింలు బిసిలుగా భావించే పరిస్థితి లేదని, ఇతర బిసిల్లో ఛాన్స్ రావాలని, కావాలని ఆకాంక్షించారు. అయితే ఆ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తరపున ఆత్మకూరు బిసిలకు లేదా మహిళలకు అసెంబ్లీ సీటు కేటాయించే విషయం బాగా చర్చనీయాంశంగా మారి 2014లో పరిశీలిద్దామని భావించారు. కానీ 2014లో కాంగ్రెస్ తరపున నెల్లూరు అసెంబ్లీ టిక్కెట్ బిసిలకు కేటాయించడంతో ఆత్మకూరు విషయం వెనుకబడింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చినా తీసుకునే పరిస్థితి లేకపోవడం, అభ్యర్థులుగా సాధారణ కార్యకర్తలే పోటీచేయాల్సి రావడం, నెల్లూరు వైఎస్ఆర్‌కాంగ్రెస్ తరపున బిసిలకే కేటాయించడంతో ఇక ఆత్మకూరులో ఆలోచించే పరిస్థితే లేకుండా పోయింది. కాగా ఈదఫా వైసిపిలో మాజీమంత్రి, నెల్లూరు అర్బన్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ గుంటూరు జిల్లా నరసారావుపేటలో ఎంపిగా పోటీచేసేలా ఆపార్టీ నిర్ణయించడంతో ఈఎన్నికల్లో ఇరుపార్టీల్లోకూడా బిసిలకు టిక్కెట్ లేనట్లుగా స్పష్టమౌతోంది. బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ లేకున్నా పార్టీల పరంగా బిసిలకు కేటాయిస్తుండే ఆనవాయితీగా ఆత్మకూరులో ఛాన్స్ కోసం వారు ఆశించారు. గతంలో ఉదయగిరి నియోజకవర్గంలో పొన్నెబోయిన చెంచురామయ్య అనే బిసి నాయకుడుకి అసెంబ్లీ టిక్కెట్ అవకాశం కాంగ్రెస్ కల్పించిన విషయం విధితమే. ఆయన కుమారుడు పెన్నెబోయిన చెంచలబాబుయాదవ్‌కు జిల్లా పరిషత్ పదవికూడా దక్కింది. ఆత్మకూరులో 1952నుండి పరిశీలిస్తే అందరూ అగ్రవర్ణాలవారికే ప్రధానపార్టీల్లో అవకాశం లభించింది. 1952లొ ఇండిపెండెంట్‌గా కమ్మ కులానికి చెందిన జి.సి.కొండయ్య అదే కులానికి చెందిన గంగవరపు తిరుపతినాయుడుపై పోటీచేసి గెలుపొందారు. 1955లో బెజవాడ గోపాల్‌రెడ్డి, 1959లో ఆనంసంజీవరెడ్డి, 1962,67లో ఆనం సంజీవరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, 1972లో కంచర్ల శ్రీహరినాయుడు, జి.సి.కొండయ్య, 1978లో డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, జి.సి.కొండయ్య, కంచర్ల శ్రీహరినాయుడు, 1983లో ఆనం వెంకటరెడ్డి, డాక్టర్ సుందరరామిరెడ్డి, 1985లో డాక్టర్ సుందరరామిరెడ్డి, ముప్పవరపు వెంకయ్యనాయుడు, 1989లో డాక్టర్ సుందరరామిరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, 1994లో కొమ్మి లక్ష్మయ్యనాయుడు,



మిగతా 2లో

# ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక రూపొందించాలి

## .. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) :** రైతులు పండించిన ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ధాన్యం సేకరణపై జాయింట్ కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయ డానికి తగినన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ చేపట్టే క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఏ ఒక్క రైతు కూడా తాను పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర రాలేదని

మిగతా 2లో

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

**నెల్లూరు మేజర్ న్యూస్:** మంగళవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా పిలిచి,పలు విషయాలను గురించి మాట్లాడారు.ప్రధానంగా తాజా రాజకీయ అంశాలపై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సీఎం పలు సూచనలు చేశారు.



# అభివృద్ధి ప్రదాత ఆదాలన్నకు అభినందనలు : కొండ్రెడ్డి రంగారెడ్డి

## - ప్రజా ఆదరాభిమానాలతో ఏడాది పూర్తి
## - రూ.150 కోట్ల పైబడి నిధులతో రూరల్ నియోజకవర్గ అభివృద్ధి

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ గా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భముగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరపున హార్దిక శుభాభినందనలు తెలియజేస్తున్నామని నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ గా 2023 ఫిబ్రవరి 6వ తేదీన పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటి వరకు వివిధ రకాలుగా రూ.150 కోట్లకు పైబడి అభివృద్ధి నిధులు మంజూరు చేయించి అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తిచేసిన ఘనత ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి దక్కుతుందని విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలో రూరల్ నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన ప్రజా అవసరాలను దృష్టిలో



మిగతా 2లో

# ఆత్మకూరులో బిసిల ఆశలు అడియాసలేనా !

డాక్టర్ సుందరరామిరెడ్డి, దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, 1999లో బొల్లినేని కృష్ణయ్య నాయుడు, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, చంద్రా రాజగోపాల్‌నాయుడు, 2004లో కొమ్మి లక్ష్మయ్యనాయుడు, బొల్లినేని కృష్ణయ్యనాయుడు, డాక్టర్ సుందరరామిరెడ్డి, 2009లో ఆనం రామనారాయణరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, 2014లో మేకపాటి గౌతంరెడ్డి, గూటూరు మురళీకన్నబాబు, షేక్ ఖాజావలి, 2019లో మేకపాటి గౌతంరెడ్డి, బొల్లినేని కృష్ణయ్యనాయుడు, కర్నాటి ఆంజనేయరెడ్డిలు వివిద పార్టీల తరపున పోటీచేయగా ఖాజావలి మినహా అందరూ అగ్రవర్ణాలవారే కావడం గమనార్హం. అయితే 2009 నుండి బిసిలకు ఎమ్మెల్యే టిక్కెట్ అవకాశం రావాలని పలువురు ఆకాంక్షిస్తుండగా అప్పట్లో ఐదేళ్లు జెడ్పిటిసి మెంబరుగా వ్యవహరించిన, జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా వ్యవహరించిన స్థానిక చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య కాంగ్రెస్ టిక్కెట్టుకు దరఖాస్తు చేసి యత్నించగా చివరిదాకా పరిశీలనలో ఉన్నా ఆపార్టీ తరపున నెల్లూరులో డాక్టర్ అనిల్‌కుమార్‌యాదవ్‌కు టిక్కెట్ లభించడంతో ఇక మరో సీటు కేటాయించే పరిస్థితి లేకపోయిందని వారి ఆశలు ఆవిరయ్యాయని భావించారు. అయితే అనంతరం పరిణామాల్లో బలమైన నాయకులే అగ్రవర్ణాలకు చెందిన వారు ఇక్కడ పోటీచేయాల్సి రావడం అన్ని ప్రధానపార్టీలకు అనివార్యమైందని, ఏదేని నామినేటెడ్ పదవులైనా బిసిలకు లభిస్తాయని ఆశించారు. కానీ అలాంటి ఛాన్స్ ఇప్పటివరకు రాలేదు. వైద్యుడుగా, సీనియర్ రాజకీయనాయకుడుగా, ఆర్థికవెసులుబాటు కలిగిన వ్యక్తిగా, సీనియర్‌నేతగా, అధికార వైసిపి నేతగా ఉన్న డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య గతంలో కాంగ్రెస్, తెలుగుదేశంలో తమ అనుచర నాయకులు డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, ఆనంరామ నారాయణరెడ్డిలను అనుసరిస్తూ ఉండేవారు. ప్రస్థుతం 2019 ఎన్నికలనాటినుండి వైఎస్‌ఆర్‌ఆకాంగ్రెస్‌లో ఉంటూ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి అనుచరుడుగా కొనసాగుతుండగా గౌతంరెడ్డి ఆకస్మికమృతితో ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఉప ఎన్నికల్లో పోటీచేయగా ఆయన విజయం కోసం, స్థానిక సంస్థల్లో వైసిపి అభ్యర్థులకోసం ఆయన విశేషంగా కృషిచేశారు. ఆయనకు పట్టణంలో, మండలంలో, ఇతర మండలాల్లో అశేషఅనుచరగణం, బంధువర్గం, వైద్యసేవా అభిమాన గణం ఉంది. ఆయనకు గతంలో అసెంబ్లీ టిక్కెట్ లభిస్తుందని ప్రచారం కూడా జరిగింది. కానీ పరిణామాలు మారినందున సీనియర్‌గా ఉన్న డాక్టర్ ఆదిశేషయ్యకు ఏదేని నామినేటెడ్ పదవి అయినా లబిస్తుందని ఆయన అనుచరులు, అభిమానులు భావించి ఆశపడ్డా నెరవేరలేదని నిరుత్సాహంతో ఉండగా ఆయన సతీమణి చిల్లూరు మంజూషాకు ఏమాత్రం ప్రాధాన్యతలేని, ప్రోటోకాల్‌కూడా లేని రాష్ట్రఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ పదవి లబించింది. ఆపదవి డాక్టర్ ఆదిశేషయ్యకే వచ్చి ఉంటే బాగుండేదని కూడా భావించారు. సీనియర్ అయిన ఆదిశేషయ్య అనుచరుల ఆకాంక్ష మేరకు మంత్రి గౌతంరెడ్డి కరుణ లభించి ఏదేని నామినేటెడ్ పోస్టు లభించే అవకాశం ఉందా అని పలువురు చర్చించకుంటుండగా గౌతంరెడ్డి హఠాన్మరణం పొందారు. డాక్టర్ ఆదిశేషయ్య సీనియర్ నాయకుడు, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి పట్టుదలగా ముమ్మరంగా యత్నిస్తుంటారు. సార్వత్రిక ఎన్నికలు రెండునెలల్లోనే రానున్నాయి. మరి సీనియర్ నాయకుడైన డాక్టర్ చిల్లూరుకు అనాదిగా అవకాశం లభించలేదనే నిరుత్సాహం పలు బిసివర్గాల్లో కన్పిస్తోంది. ఎమ్మెల్యే టిక్కెట్ ఎలాగో ఇక్కడ అవకాశం లేని పరిస్థితి కాగా జిల్లాలో మరేదైనా నియోజకవర్గాల్లో టిక్కెట్‌కు పరిశీలించడమో, ఏదేని ప్రాధాన్యతాపదవికి హామీ లభించడమో అవసరమని , సీనియర్‌గా రాజకీయాల్లో ఉంటూ ఆర్థిక వెసులుబాటు కలిగిన డాక్టర్ చిల్లూరుకు కనీసం వ్యవసాయమార్కెట్‌కమిటీ ఇద్దామన్న ఆలోచన అటు కాంగ్రెస్‌లో కానీ, తెలుగుదేశంలోకానీ, నేడు వైసిపిలోకానీ లేకపోవడం విచారకరమని, మరి ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో ఏంజరుగుతుందో చూడాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు..

# పకడ్బందీగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

**- పక్కాగా ఏర్పాట్లు చేయాలి**

**- మార్చి 1 నుంచి ఇంటర్మీడియట్, మార్చి 18 నుంచి టెన్త్ పరీక్షలు**

**- జిల్లా కలెక్టర్ హరినారాయణన్**

**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు.



మంగళవారం నగరంలోని కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. 81 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలకు 52076 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. వీరిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 25202 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 24243, ఒకేషనల్ విద్యార్థులు 2631 మంది ఉన్నారు. 4 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే మార్చి 18వ తేదీ నుంచి 30 తేదీ వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల మధ్య 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32834 మంది విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలనన్నారు. పరీక్ష సమయానికి నిర్ణీత సమయాన్ని కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులందరూ ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి అన్ని పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులను తనిఖీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ పనులను చేయించాలని అన్నారు. ఆర్ టి సి వారు విద్యార్థులకు సౌకర్యవంతంగా పరీక్షలకు ఒక గంట ముందుగానే వెళ్ళే విధంగా వివిధ గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రవాణా శాఖ ద్వారా పరీక్షల ప్రశ్న పేపర్ల పంపిణీకి వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లను చేసి పరీక్షలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.తొలుత జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు చేపట్టాల్సిన కార్యాచరణ పై ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, డిఈవో గంగాభవాని కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్ఓ లవన్న, ఏ ఎస్ పి శ్రీనివాసులు, డిటిసి చందర్, డి పి ఓ సుస్మిత, అడిషనల్ కమిషనర్ శర్మద, డిప్యూటీ డీఈవో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక రూపొందించాలి

బాధపడకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వీలున్నంతవరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ గోడౌన్లలో నిల్వచేయాలని అవసరమైతే ప్రైవేట్ గోదాములు వినియోగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ముందే రైతు భరోసా కేంద్రాల వారీగా ధాన్యం ఉత్పత్తి వివరాలను పౌరసరఫరాల శాఖకు అందజేయాలన్నారు. మార్కెటింగ్ అధికారులు తేమ కొలిచే మీటర్లు , తూకాలు తార్పాలిన్లు, తదితర ఇతర పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకానికి క్వింటాలు రూ.2203లు, కామన్ వెరైటుకి రూ.2183 లు ప్రకటించి నందున , అంతకు తక్కువ కాకుండా రైతుకు కనీస మద్దతు ధర లభించడానికి రైస్ మిల్లర్ల అసోసియేషన్ లతో ఫుడ్ కార్పొరేషన్ అధికారులతో ,వ్యవసాయ, మార్కెటింగ్ ప్రొక్యూర్మెంట్ కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్కు సూచించారు .జిల్లాలో 2,60,03 ఎకరాలలో వరి సాగు జరుగుతున్న దని, ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామని వ్యవసాయ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి కలెక్టర్కు వివరించారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డి ఎం సివిల్ సప్లైస్ లక్ష్మి నరసింహారావు, డీఎస్ఓ వెంకటరమణ, డిటిసి చందర్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధికారి రామకృష్ణ, ఏడి మార్కెటింగ్, సివిల్ సప్లై ఎ యస్ ఓ లు, డీటీలు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఆదాలన్నకు అభినందనలు : కొండ్రెడ్డి రంగారెడ్డి

ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజా నాయకులుగా నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగోరిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రజలందరు రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దత్తు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రజలను కోరారు. అభివృద్ధి ప్రదాత ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి మరోసారి నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని ఆయన ప్రకటనలో తెలిపారు.

## వింజమూరు సచివాలయలను తనిఖీ చేసిన తహసీల్దార్ ఎం.వి కృష్ణారెడ్డి.



**వింజమూరు మేజర్ న్యూస్** మండలంలోని సచివాలయ పరిధిలో ఉండే జగనన్న పేదలందరికి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ లో భాగంగా వింజమూరు 1,3,4 సచివాలయలలో జరిగే రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా సచివాలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఇందులో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పంచాయతీ కార్యదర్శి సబ్ జాయింట్ రిజిస్టర్ గా , వి ఆర్ ఓ ఎక్యూట్ గా ఉంటూ మండల పరిధిలో నీ 1453 పట్టాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలనీ సూచించారు . ప్రస్తుతం 350 ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలియజేసేరు. పేదలందరికి ఇల్లు పట్టాల రిజిస్ట్రేషన్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అయన హేచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు 10 వ తేదీ కి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలనీ ఆదేశాలు జారీ చేసేరు.

## కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న వాటర్ ట్యాంక్..

## వాటర్ పైపులనుపూడ్చి రక్షణ కల్పించండి...



**సంగం. మేజర్ న్యూస్.** తిరుమన తిప్ప వద్ద కొండపైన వేల లీటర్లు సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. వివరాల్లోకి వెళితే వెయ్యి కుటుంబాలు నివసించే తిరుమన తిప్ప ఏరియా నందు వేల లీటర్లు సామర్థ్యం కలిగిన త్రాగునీరు అందించే వాటర్ ట్యాంక్ ను 20 లక్షల రూపాయలతో త్రాగునీరు కోసం నిర్మించారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ ట్యాంకు ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు త్రాగునీరు అందిస్తుంది. ఈ క్రమంలో ఓ ప్రబుద్ధుడు తన ఇంటికి దారి లేకపోవడంతో జెసిబి ద్వారా వాటర్ ట్యాంక్ ప్రక్కనే దారి ఏర్పాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో దారి ప్రక్కనే వాటర్ ట్యాంక్ త్రాగు నీరు అందించే వాటర్ పైపులు బయటపడి దర్శనమిస్తున్నాయి. గత కొంత కాలం క్రితం ఈ ప్రబుద్ధుడు అక్కడ జెసిబి ద్వారా తొవ్వగా వాటర్ వచ్చే ఒక పైపు డామేజ్ అయింది. అప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు త్రాగునీరు నిలుపుదల చేశారు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొని ఉంది. జెసిపి ద్వారా తవ్వడం వలన వాటర్ ట్యాంక్ పిల్లర్స్ వీకై పడిపోవడానికి సిద్ధంగా ఉంది. ఈ ట్యాంకు కూలిపోతే 1000 కుటుంబాలకు త్రాగునీరు ఆగిపోతుంది. ఓ ప్రబుద్ధుడు పట్ల తాగునీరుకు ఆటంకం కలుగుతుంది. అధికారులు చొరవ తీసుకొని త్రాగునీరు అందించే వాటర్ ట్యాంక్ చుట్టూ కంచె ఏర్పాటు చేయవలసిందిగా తిరుమన తిప్ప ప్రజల కోరుతున్నారు.మండల అధికారులు కానీ, జిల్లా యంత్రాంగం కానీ స్పందించి లోపలికి ఉన్న వాటర్ ట్యాంక్ పైపులు, బయటకు కనపడకుండా పూడ్చి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## నేషనల్ డి వార్మింగ్ డే ను విజయవంతం చేయాలి..

## ఎంపీడీవో శేషగిరిరావు...



**సంగం. మేజర్ న్యూస్.**సంగం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషగిరి రావు, దాక్టర్ శ్రీనివాసులు రెడ్డి నేషనల్ డి వార్మింగ్ డే పై మండల లెవల్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ నెల 9 న జరిగే నేషనల్ డి వార్మింగ్ డే ను విజయవంతం చేయాలని మంగళవారంసూచించారు.ప్రతీ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు నమిలి మింగించెలా చర్యలు తీసుకోవాలనిసూచించారు.అనంతరం పోస్టర్ ను విడుదల చేసి.. కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎం ఈఓ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతకు పొంగళ్ళు



**పెళ్లకూరు మేజర్ న్యూస్** :మండలంలోని చావాలి గ్రామం నందు మంగళవారం గ్రామ దేవత అరేటమ్మకు గ్రామస్తులు అంతా కలిసి పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లి మమ్ములను కాపాడు అంటూ తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరికి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బత్తుల శ్రీనివాసులు, పురోహితులు దువ్వూరు దనయ్య గ్రామస్తులు యువత పాల్గొన్నారు

# మాదవ నగర్ లో మాదిగల పట్ల చూపుతున్న కుల వివక్ష పై ఆగ్రహించిన...ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్....నేతలు

**విింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం స్థానిక ఆర్ అండ్ బీ బంగ్లా నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగపాల్గొని. మాట్లాడుతూమాధవ నగర్ గ్రామంలో మాదిగలు ఓ దాత సాయంతో ఏర్పాటు చేసుకుంటున్నవాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని.అడ్డుకోవడం అంటే కేవలం మాదిగల పట్ల వివక్ష చూపుతున్నారనిఅన్నారుఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 77..సంవత్సరాల అవుతున్న కుల వివక్ష పోలేదు అనే దానికి నిదర్శనం మాదవ నగర్ లో జరుగుతున్న పరిణామాలనిమాదిగలు చేస్తున్న నిర్మాణాన్ని...అడ్డు కుటున్న..స్థానిక సర్పంచికి అండగా...ఈ నియోజకవర్గ వైఎస్ఆర్సీపి ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉన్నారని...ఈ విషయాన్ని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేము అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని చెబుతుంటే ఉదయగిరి నియోజకవర్గంలో మాత్రం మాదిగల పట్ల వ్యవహరిస్తున్న తీరు చూస్తే మాదిగలను చిన్న చూపు చూస్తున్నారని అర్థం అవుతుందనిఅన్నారు.ఇలాంటి ఘటనలు జరుగుతున్న క్రమంలో ఈ జిల్లా ఉన్నతాధికారుల వెంటనే స్పందించి మాదిగలపట్ల వ్యవహరిస్తున్న తీరు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 24 గంటల్లో ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపి ఇన్చార్జ్ తమ వైఖరిమార్చుకుని మాదిగలు చేస్తున్న



వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని కొనసాగించాలని లేదంటే...నియోజకవర్గంలో మాదిగల తిరుగుబాటు అడుగడుగునా తప్పదని వారు హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల ఇన్చార్జ్ గోచిపాతల ఆనంద్ రావు మాదిగ,మొలబంటి సుధాకర్, మొలబంటి అనోక్,మొలబంటి రాఘవేంద్ర,కొత్త కిరణ్, మొలబంటి ఏసు,నందిపాటి మధుసూదన్,మొలబంటి వెంగళరావు, మొలబంటి ప్రసన్న కుమార్,మరియు గ్రామ పెద్దలు యువకులు..తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ విస్తృత స్థాయి సమావేశం

**విింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి నియోజకవర్గంలోనీ వింజమూరు మండలంలో బిజెపి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం మేరకు ఆంధ్రప్రదేస్ లో రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉందని, ప్రతి గ్రామానీకి పల్లె పోరు బాట కార్యక్రమంతో కార్యాచరణ చేస్తున్నామని, ప్రజల్లో బీజేపీ కి మంచి పరిణామాలు ఉన్నాయని అయన తెలియజేసేరు. కేంద్రం నిర్వహిస్తున్న ప్రతి పధకం ప్రతి గడపకి చేరుతున్నాయని, పీఎం నరేంద్ర మోడీ నాయకత్వంలో మేము భాగస్వాములుగా ఉండడం చాలా ఆనందంగా ఉందని అయన కొనియాడేరు. రాబోయే కేంద్ర ఎన్నికల్లో కూడా 3 వ సారి బీజేపీ విజయ దుందిభి మ్రోగిస్తుందని అయన హర్షం వ్యక్తం చేసేరు. అయోధ్య లో నిర్మితమైన బాలరాముని దేవాలయం ప్రతి హిందువుకు ఒక మచ్చుతునక అని అభిప్రాయపడ్డారు. రాష్టంలో జరిగే అన్యాయాలను ఎదిరించ గలిగే సత్తా ఒక బీజేపీ కె సాధ్యం అని, అందుకే రాష్ట్ర భవిష్యత్తు సువిక్షంగా ఉండాలంటే బీజేపీ కి మద్ధతుగా నిలవాలని



అయన తెలియజేసేరు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల. నారాయణ,నియోజకవర్గం కన్వీనర్ కదిరి. రంగారావు, మండల అధ్యక్షులు దేగ. మధు, బీజేపీ నాయుకులు రమేష్ రెడ్డి, మురళిదర్ రెడ్డి, అన్ని మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

# జలసంఘ కమిటీలు ఏర్పాటు చేయాలి.

**ఉదయగిరి మేజర్ న్యూస్.** జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా గ్రామాల్లో జలసంఘ కమిటీలను ఏర్పాటు చేయాలని ఏపీఎం సయ్యద్ ఖాజారంతుల్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో సీసీలు, వీవోఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీల



ఏర్పాటుతోపాటు బ్యాంకు ఖాతాలను ప్రారంభించాలన్నారు. ఇందులో పొదుపు మహిళలు తొమ్మిది మంది, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కలిపి 11 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

### - సిఐటియు ఆటో సంఘం జిల్లా అధ్యక్షులు



**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు లోని మార్కెట్ సెంటర్ సిఐటియు ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం కోటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బివి రమణయ్య మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత 2023 లోని చట్టంలోని డ్రైవర్ల మెడకు ఉరితాడుగా మారుతున్న 106(1)మరియు 106(2) సెక్షన్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. “హిట్ %డ% రన్” పేరుతో డ్రైవర్ కు 10 సంవత్సరముల వరకు జైలు శిక్ష జరిమానా విధించడం ఘోరం అన్నారు. ఈ ప్రమాదకరమైన చట్టం రద్దు చేయాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా రవాణారంగ కార్మికులు చేస్తున్న బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి కోటయ్య, కార్యదర్శి బి రమేష్ బల్లి పెంచలయ్య, వెంకటేశ్వర్లు, దినేష్, జి సుధాకర్, పి మహేష్ రఫీ, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SHARMILA KUMARI JAIN W/o PRAVEEN KUMAR JAIN (Old Name)Bearing Passport No. H4114883 resident of D.No.14-89,Flat No.202,2 nd Floor, Sankheswara Heights, Annam Vari Street,Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as

**SHARMILA KUMARI W/o PRAVEEN KUMAR JAIN (New Name)**

## ఎన్నికలకు సమాయత్తం కావాలి - సత్తాచాటాలి

### -సన్నాహకసభలో బిజెపి నేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని, పార్టీ శ్రేణులంతా సమాయత్తం కావాలని, సంసిద్ధులై ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరులోని త్రికోటేశ్వరకళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన బిజెపి ఎన్నికల సన్నాహక సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో భారతీయకిసాన్‌మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు ,నెల్లూరు పార్లమెంట్ పార్టీఇన్‌చార్జ్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు కాకు విజయలక్ష్మి, పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గాజుల వెంకయ్యనాయుడు తదితరులు ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఎవరైనా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమైక్యతతో పనిచేసి నియోజకవర్గంలో పార్టీ సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం గత పదేళ్ళుగా చేస్తున్న అభివృద్ధి, సంక్షేమపథకాలను ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వారు కోరారు. దాంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలనావైఫల్యాలను కూడా ప్రజలకు వివరించాలన్నారు. ఆంధ్రాలో ఒక్కసారి అనే నినాదంతో ఇంటింటికెళ్ళాలని, కార్యకర్తలు నిర్లక్ష్యం వహించకుండా పార్టీ ఆదేశాలమేరకు పనిచేయాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు, వ్యవసాయమార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి,బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి, బత్తల కృష్ణయ్య, చింతలపల్లి భరత్‌రెడ్డి, నియోజకవర్గ కోకన్వీనర్ ఉప్పులూరు నరశింహులునాయుడు, వివిద మండలాల నాయకులు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, చెంచుల్‌రెడ్డి, కుంకు బాలయ్యనాయుడు, సోషల్‌మీడియా కోకన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిమలూరులో సామూహిక ఎలుకల నివారణాకార్యక్రమం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం మహిమలూరులో మంగళవారం సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ఉచితంగా ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందును పంపిణీ చేశారు. ఈమందును నూకలలో కలిపే విధానం, ఎలుకల కన్నంలో ఏవిధంగా ఉంచాలి తదితర విషయాలను రైతులకు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు వివరించారు. పొలాల్లో పంట ఎలుకలతో నష్టపోకుండేలా ఈమందును వాడాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా రైతులచేత నూకలు,మందు కలిపే విధానం గురించి ప్రయోగాత్మకంగా తయారుచేయించి వివరించారు. ఈకార్యక్రమంలో మహిమలూరు సర్పంచ్ పి.చంద్రశేఖర్, ఎంపియివో షేక్ ఖాజానవాజ్, రైతులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అజాతశత్రువు డాక్టర్ "బొమ్మిరెడ్డికి అఖండ నివాళులు











### -ప్రజా సేవానేత,వైద్యసేవాదాత

### -తరలివచ్చిన అన్నిపార్టీలనేతలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ప్రజావైద్యులుగా, పేదల వైద్యులుగా పేరుగాంచడంతోపాటు రాజకీయాల్లో అడుగుపెట్టి 3దపాలు 15సంవతసరాలపాటు శాసనసభ్యులుగా, రెండేళ్ళు రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా వ్యహరించి అశేషంగా ప్రజలకు సేవలందించినేతగా పేరుగాంచి అజాతశత్రువుగా అందరిమదిలో నిలిచిన డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డికి ఆయన వర్ధంతి సందర్భంగా అఖండనివాళులర్పించారు. మంగళవారం డాక్టర్ సుందరరామిరెడ్డి 4వవర్ధంతి కాగా ఆయన కుమారుడు, మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బిఎస్‌ఆర్‌సెంటర్‌లోని డాక్టర్ బిఎస్‌ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేశారు. అమెరికాలో ప్రముఖ కార్డియాలజిస్ట్‌గా ఉన్న సుందరరామిరెడ్డి సోదరుడు డాక్టర్ తూమాటి రామకృష్ణారెడ్డి-దేవసేనమ్మ దంపతులు విచ్చేసి ఘననివాళులర్పించారు. సుందరరామిరెడ్డి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బిఎస్‌ఆర్ సతీమణి అరవిందమ్మ, కోడలు డాక్టర్ షకీలా(దివంగత డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి సతీమణి),కుమారుడు రాఘవేంద్రరెడ్డి, అమెరికాలో ఉంటున్న కుమార్తె దేవిరెడ్డి మైథిలి, అమెరికానుండి వచ్చిన బొమ్మిరెడ్డి సమీపబంధువులు శశికళ, దొరసానమ్మ, అనురాధ, బట్టేపాడుకు చెందిన వీరనారాయణరెడ్డి-మల్లిక దంపతులు, స్థానిక అభిరామ్ హాస్పిటల్ నిర్వహకులు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి-డాక్టర్ దీప్తిమేకపాటి దంపతులు, కోడూరు నారాయణరెడ్డి-కౌసల్యమ్మ దంపతులు, తదితరులు సుందరరామిరెడ్డి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. డాక్టర్ సుందరరామిరెడ్డి తమ స్వంత బిఎస్‌ఆర్ హాస్పిటల్ ఏర్పాటుచేసి రోగులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా వైద్యసేవలందించి పేదల వైద్యులుగా పేరుగాంచారు. ఆయన శాసనసభ్యులైనా వైద్యవృత్తిని ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా తుదిశ్వాస వరకు వైద్యసేవలందించారు. ఐదుదపాలు పోటీచేసి 3దపాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన సుందరరామిరెడ్డి ఆత్మకూరుకు వినూత్నంగా ఆర్‌డబ్ల్యుఎస్‌పథకం, రీకో సంస్థ, 50మందికి ఉద్యోగాలు తదితర అభివృద్ధి సాధించారు. ఆయన వర్ధంతి కార్యక్రమానికి పార్టీలకతీతంగా నేతలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అభిమానులు విచ్చేసి నివాళులర్పించారు. వివిదపార్టీలకు చెందిన నాయకులు,ప్రజాప్రతినిధులు వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అభిమానులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఇందూరు వెంకటరమణారెడ్డి, కేతా విజయభాస్కరరెడ్డి, సుంకరపెంచలచౌదరి, అల్లారెడ్డి ఆనందరెడ్డి, షేక్ సర్దార్, కొప్పోలు రమాదేవి, పుచ్చలపల్లి రాధిక, షేక్ మహబూబ్‌బాషా, పొడమేకలపెంచలయ్యయాదవ్, డాక్టర్ జి.మస్తానయ్య, డాక్టర్ శివశేఖర్‌రెడ్డి, సాధిక్‌హుస్సేన్,కొండా వెంకటేశ్వర్లు, పెమ్మసాని శ్రీనివాసులునాయుడు, కుడుముల సుధాకర్‌రెడ్డి, గుండాల మునిరెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, ఆత్మకూరు నాగయ్య, మనోహర్‌రెడ్డి, కలామ్, పులిమి శైలజారెడ్డి, చెరుకూరు పద్మావతమ్మ, దాసరి మధుసూధనరావు, పి.రమణయ్య, ఎం.గంగాధరం, కామాక్షయ్యనాయుడు, ఒంటేరు మల్లికార్జున, తదితరులంతా డాక్టర్ సుందరరామిరెడ్డి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించి ఆయనను స్మరించుకున్నారు.

# ఎలక్షన్ నిర్వహణలో వాలంటీర్లకు నో ఎంట్రీ.... కలెక్టర్ లక్ష్మి షా

**డక్కిలి మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోవు సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలలో మరియు ఎలక్షన్ సేవలులో గ్రామ వాలంటీర్లకు ఎలాంటి అనుమతి లేదని వారిని ఎక్కడైనా వినియోగించుకున్నట్లయితే సంబంధిత అధికారులపై చుట్టుపరమైన చర్యలకు వెనుకడబొమన్నారు తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మి షా. మంగళవారం బిఎల్వోలతో జరిగిన కాన్ఫరెన్స్లో కలెక్టర్ లక్ష్మి షా మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో వసతులు సదుపాయాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు, దివ్యాంగులకు ప్రత్యేక వీల్ చైర్స్, ట్రాక్ ఏర్పాట్లు ఉండాలన్నారు. ఓటర్లకు వారి పోలింగ్ నమోదు స్లిప్పులను సంబంధిత బిఎల్వోలు పంపిణీ చేయాలని బయట వ్యక్తులకు ఇవ్వకూడదన్నారు, ఓటర్ లిస్టులో చేర్పులు మార్పులు త్వరితగతిన పూర్తిచేయాలని బి ఎల్ వోలు పారదర్శకంగా ఉండాలని ఏమైనా పొరపాట్లు జరిగితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వోలు ప్రభాకర్, నరసింహులు గ్రామ రెవెన్యూ అధికారులు నాగేంద్ర, రామ్మోహన్, వీఆర్ఏ పార్వతి, పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## రహదారిభద్రతావారోత్సవాల పోస్టర్ల విడుదల

### - అవగాహనా కార్యక్రమాల్లో ఎంవిఐ రాములు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** జాతీయరహదారి భద్రతామాసోత్సవాల పోస్టర్లను మంగళవారం స్తానిక ఆర్డీవో కె.మధులత ఆవిష్కరించారు. స్థానిక మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు ఆధ్వర్యంలో ఆర్డీవో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ వాహనకారులు, వాహనచోదకులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ప్రమాదరహిత ప్రయాణాలు సాగించాలని సూచించారు. అనంతరం ఎంవిఐ రాములు స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో పోస్టర్లను ఏర్పాటుచేసి అందరికీ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం, ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి తదితరులు పాల్గొన్నారు. స్తానిక అభిరామ్ హాస్పిటల్‌లో కూడా పోస్టర్లను ఏర్పాటు చేయగా హాస్పిటల్ ఎండి డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి అందరికీ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు మాట్లాడుతూ మంచిసహాయకుడు(గుడ్‌సమరిటన్)గా రహదారిప్రమాదబాధితులకు సహాయం అందించాలని, వారిని కాపాడాలనే లక్ష్యంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గంటలోపు సరైన వైద్యచికిత్స అందితే క్షతగాత్రుల ప్రాణాలు కాపాడవచ్చన్నారు. క్షతగాత్రులకు స్వచ్ఛందంగా సాయమందించేలా గుడసమరిటన్‌లు తయారు కావాలన్నదే ప్రధానలక్ష్యంగా ఈ వారోత్సవాల సందర్భంగా అందరికీ అవగాహన కల్పిస్తున్నమని రాములు పేర్కొన్నారు.

## 9న డీ వార్మింగ్ డే

### - జిల్లా కలెక్టర్ హరినారాయణన్

**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్).** చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు జిల్లావ్యాప్తంగా ఈనెల 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన (డీ వార్మింగ్ డే) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో జాతీయ నలుపురుగుల నిర్మూలన కార్యక్రమం పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. తొలుత జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పెంచలయ్య నులిపురుగుల నిర్మూలనకు సంబంధించి చేపట్టిన ప్రణాళికను అధికారులకు వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో ఈనెల 9న ఆల్బెండజల్ మాత్రలను విద్యార్థులకు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అంగన్వాడి కేంద్రాలకు రాని 1-2 సంవత్సరాల చిన్నారుల చిన్నారులకు ఆశ కార్యకర్త, ఏఎన్ఎంలు ఇంటికి వెళ్లి మాత్రలు అందించాలన్నారు. ఒకటి నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు సగం టాబ్లెట్, 2-19 మధ్య వయసుగల వారికి ఒక మాత్ర అందించాలన్నారు. ఈ మాత్రలను ఎట్టి పరిస్థితుల్లో కూడా నేరుగా మింగించరాదని, నమిలి చప్పరించి మాత్రమే మింగేలా అవగాహన కల్పించాలన్నారు. భోజనం తర్వాత మాత్రమే మాత్రను మింగించాలన్నారు.అనంతరం నులిపురుగుల నివారణ పై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వికాస్, డిపిఓ సుస్మిత, డిఈవో గంగా భవాని, ఆర్ఐవో శ్రీనివాసులు, సిడిపివో అనూరాధ, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# జనంలోకి జనసేన కార్యక్రమం 181వ రోజు.

## భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా జనసేన సిద్దు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం జనసేన నాయకులు సిద్దు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని స్థానిక వెంకటేశ్వర థియేటర్ దగ్గర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిద్దు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉపాధి కోసం పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని టీడీపీ,జనసేన ప్రభుత్వం వచ్చాక కార్మికులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు.ఈ ప్రభుత్వంలో అన్నీ రకాల కార్మికులు నష్టపోయారని తెలిపారు.అవినీతి రహిత పాలన జనసేన పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర అభివృద్ధి కోసం,యువత భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కి ఒక్క అవకాశం ఇవ్వాలని తెలిపారు. ఈ ప్రభుత్వంలో అవినీతి,అరాచకాలు పెరిగి పోయాయని ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో కావలి గ్రావెల్ మాఫియా,ఇసుక మాఫియా,రేషన్ బియ్యం మాఫియా,ప్రభుత్వ భూములు కబ్జాలు,అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ,ప్రజల



ఆస్తులను అడ్డగోలుగా అవినీతి చేసి దోచుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు తోట శేషయ్య,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,కావలి రూరల్ మండల అధ్యక్షులు తిరుపతి స్వామి,పుల్లయ్య,సాయి,ప్రవీణ్, లక్ష్మణ్,రామకృష్ణ,జయరాం,బ్రహ్మయ్య,ఈశ్వర్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## దువ్వూరు మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీలో చేరిక కు ముహూర్తం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం మాజీ దగదర్తి ఎం.పీ.పి మరియు దువ్వూరు మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ గున్నం రెడ్డి హరి కిషోర్ రెడ్డి వారి తల్లి దగధర్తి మాజీ ఎంపీపీగా ఉన్నారు గత 2014లో ఆ కుటుంబాన్ని రాజకీయంగా వైసిపి ప్రభుత్వం అనేక విధాలుగా ఇబ్బందులకు గురయ్యారు. దానికి ముఖ్య కారణం కావలి షాడో ఎమ్మెల్యేగా పిలవబడుతున్న వారివలన సమాచారం. వారి కుటుంబం ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డిని కలవడం జరిగింది. త్వరలోనే తెలుగుదేశం పార్టీలో అధికారికంగా కృష్ణారెడ్డి సారథ్యంలో పార్టీలో చేరనున్నట్లు" సూర్య" ప్రతినిధికి తెలిపారు. ముహూర్తం కూడా త్వరలోనే ఉంటుందని హరి కిషోర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఈసారి కావలి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసేందుకు శయ



శక్తుల కృషి చేస్తామని దగదర్తి మండలమే కాకుండు నియోజకవర్గంలో ఉండే ప్రతి ఒక్కరు కూడా ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు 2024లో శయ శక్తుల కృషి చేస్తానని వారు తెలిపారు.అదే బాటలో కావలి నియోజకవర్గం లో ఇంకా కొంతమంది వైసీపీ నాయకులు మరియు రిజర్వ్‌గా ఉన్న కొంతమంది మరియు అసంతృప్తితో ఉన్న వారు, షాడో వలన ఇబ్బంది పడిన కుటుంబాలు సైతం త్వరలోనే ఆయన బాటలో నడుస్తారని సమాచారం.

## వైయస్సార్ స్మృతి వనంకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

**ప్రారంభోత్సవాన్ని విజయవంతం కావటానికి కృషి చేసిన అధికారులకు. నాయకులకు. నా కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు. అభిమానులకు.**

**ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు**

**వైయస్సార్ స్మృతి వనం కట్టా. సుధాకర్ రెడ్డి కల సాకారం స్మృతి వనాన్ని ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి . వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి కి ఎంపీ గురుమూర్తికి. జడ్పీ చైర్మన్ అరుణమ్మకి. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు. నా సోదరులకు అభినందనలు.**

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి**

**దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని మేనకూరు ప్రాంత ప్రజలు జీవితాంతం మరువరు .**





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా జరిగిన మేనకూరు వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. మేనకూరు సెజ్ ప్రాంతంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖరరెడ్డి జ్ఞాపకార్థం ఒక కోటి యాభై లక్షల రూపాయల తన స్వంత నిధులతో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి సకల సౌకర్యాలతో నిర్మించిన వైయస్సార్ శృతి వనాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. కట్టా సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సతీమణి నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి,ఆయన సోదరులు వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కట్టా కమలాకర్ రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ కట్టా భవాని శంకర్ రెడ్డి, కట్టా కోటారెడ్డిల సహకారంతో వైయస్సార్ శృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమ అంగరంగ వైభవంగా జరిగింది.తన స్వంత నిధులతో వైఎస్సార్ శృతి వనం ఏర్పాటు చేసి,వైయస్సార్ కీర్తి ఈ ప్రాంత ప్రజలకు గుర్తుండి పోయేలా ప్రారంభోత్సవం చేయించిన కట్టా సుధాకర్ రెడ్డిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందించారు. ఈ నేపథ్యంలో కట్టా సుధాకర్ రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడారు.మేనకూరు వైయస్సార్ స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులుకు సుధాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కృషి సహకారంతో మేనకూరులో ఏర్పడిన సెజ్ లోని పరిశ్రమల్లో వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కలిగాయన్నారు. సెజ్ పుణ్యమా అని ఈ ప్రాంతం సుభిక్షంగా ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం తాను నిర్మించిన వైయస్సార్ స్మృతి వనాన్ని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించడంతో తన ఆశయం నెరవేరిందని సుధాకర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మేనకూరు అభివృద్ధి,వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.

# తెలుగు జాతి అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబు:గణపర్తి కిషోర్ నాయుడు.

**తెదేపాతోనే గ్రామీణ ప్రాంతాలు,అన్ని వర్గాల అభివృద్ధి.**

**వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడండి.చంద్రబాబు నాయుడును ఆశీర్వదించండి.**

**అడుగడుగునా నీరాజనం, ప్రజాదరణతో స్పీడందుకున్న సైకిల్.**

**గుణపాటిపాలెంలో ఇంటింటి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం.**



చిట్టమూరు మేజర్ న్యూస్తెలుగు జాతి అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడని తెదేపాచిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ గూడూరు ఇన్చార్జి,మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం చిట్టమూరు మండలం గుణపాటిపాలెంలో స్థానిక నాయకులు నరమాల మోహనయ్య,సుబ్రహ్మణ్యం రెడ్డి,అంకబాబు,హరి,కలికిరి సుబ్రహ్మణ్యంలతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ లపై 7వ రోజు ప్రచారం నిర్వహించారు.మినీ మేనిఫెస్టోపై ఇంటింట ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టు కొమ్మలైన గ్రామాలను అభివృద్ధి పదాన నడిపి,అన్ని వర్గాలకు అండగా,అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా ప్రజా క్షేమం కోసం కృషిచేసిన చంద్రబాబు మచ్చలేని నాయకు డన్నారు.రాష్ట్రంలో అన్యా యాలు,అక్రమాలతో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి కక్ష సాధింపుతోనే నిరాధార ఆరోపణలతో 53 రోజుల పాటు బాబును జైల్లో ఉంచి వికృతానందం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు.గాడి తప్పిన వైకాపా పాలనపై ఎప్పటికప్పుడు నిరసన కార్యక్రమాలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీసులను అడ్డు పెట్టుకుని,భయ భ్రాంతులకు గురిచేశారన్నారు.తెదేపా అధికారంలోకి వస్తే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్న ఆయన జగన్ రెడ్డి నిరంకుశత్వం, నిర్బంధాలకు 2024 ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజాతీర్పు చెంపపెట్టులా ఉండాలన్నారు. ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయకపోగా,భారాలు మోపిన ఘనత వైకాపా ప్రభుత్వానిదన్నారు. నిత్యావసరాల నుండి రైతుల పనిముట్ల వరకు అన్నింటా ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు.గుణపాటి పాలెంలో పెద్ద ఎత్తున ప్రజాదరణ, అడుగడుగునా నీరాజనాలు పలకడంతో సైకిల్ స్పీడ్ పెంచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి సునీల్ రెడ్డి,గుంపర్ల చిన్నారావు,మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, కాపులూరు చెంచురామాచారి,మోహన్ రెడ్డి, కల్లూరు మణి,సిహెచ్ మురళీధర్, శీనయ్య,అంకయ్య,రమేష్,శ్రావణ్, నాగరాజు స్థానిక నాయకులు శోభన్ బాబు,చిన్న కస్తూరయ్యలతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# నెలబల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని నెలబల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమంను పంచాయతీ కార్యదర్శి సి. హెచ్ మధుమోహన్ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిధులుగా జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కు ఆదర్శం అని తెలిపారు. మొట్ట మొదటి సారిగా,రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య వివరాలను నమోదు చేసి,అవసరమైన వారందరికీవైద్యం అందించడం అద్భుతమైన కార్యక్రమం అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన ఆరోగ్య, వైద్య పరీక్షలను నిర్వహించి,మందులను ఉచితం గా అందజేసి, మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఇతర ఆసుపత్రలకు రెఫెర్ చేయడం జరుగు తుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటి వద్దకే వైద్యాన్ని అందించేందుకు ఈ వినూత్న కార్య క్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్ప టికే వైద్యాన్ని ప్రజల వద్దకు చేర్చిన ముఖ్యమంత్రి, ఆరోగ్యసురక్ష ద్వారా స్పెషలిస్టు సేవలను సైతం గ్రామాల్లోకి తెచ్చారన్నారు. మాజీ



ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ, 108 ద్వారా వైద్యాన్ని పేదప్రజలకు అందించారని తెలిపారు,ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి దానిని రెండింతలుగా చేసి ప్రజలకు సేవలు చేస్తున్నారని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె సురేష్ బాబు,స్థానిక సర్పంచ్ నెలుబల్లి కమలమ్మ,సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు ఒప్పంద జీ.వో.లను వెంటనే జారీ చేయాలి .

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** .గూడూరు లో మున్సిపల్ కార్మికులు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు. అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటం విరమించి నెల రోజులు కావస్తున్న జీ.వో.లు జారీ చేయడంలో ప్రభుత్వం ఆలసత్వాన్ని నిరసిస్తూ ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు. ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. సమ్మె ముగింపు రోజు జరిగిన ఒప్పందాల మేరకు జీవోలను రెండు లేదా మూడు రోజుల్లో జారీ చేస్తామని నాడు "గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్" అధికారులు హామీ ఇచ్చారని ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ ,సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లింపు విషయమై ఇప్పటివరకు మినిట్స్ కాపీ తో పాటు ఒప్పందం కుదుర్చుకున్న జీ.వో.లు జారీ చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కాలయాపన విడనాడి తక్షణమే జీవోలను జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రం ఏ.వో. అందజేయడం జరిగింది. ఈ




కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బి.రమేష్, కార్యదర్శి ధారా కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పెంచల ప్రసాద్,(పి.పి) బి.మురళి, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి. ప్రభావతి, కార్యదర్శి సంపూర్ణమ్మ , రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, కార్యదర్శి సురేష్, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## కోడూరు బిట్టు 2 సర్వే నెంబర్ 497లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు




నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం కోడూరు పంచాయితీ బిట్టు 2 సర్వే నెంబర్ 497 లోని ప్రభుత్వ భూములు పట్టా భూములు వివాదంగా మారి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. 1973 సీలింగ్ చట్టం ప్రకారం పెమ్మా రెడ్డి పిచ్చి రెడ్డి అనే రైతు సీలింగ్ కింద కొంత భూమిని వదిలేశారు. సీలింగ్ లబ్ధిదారులకు పట్టాదారులకు 497, 498 సర్వే నెంబర్లలో ఒకే సబ్ డివిజన్ కింద లబ్ధిదారులు పట్టాదారుల నెంబర్లు నమోదు చేసి ఉన్నారు2017 లో పూర్వపు రికార్డులు ఏమీ చూడకుండా రెవిన్యూ అధికారులు ప్రలోభాలకు లోబడి అడంగల్ సృష్టించినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఆర్ టి యాక్ట్ ద్వారా తెలుసుకున్న రైతు కావలిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి అనేక దఫాలు రెవెన్యూ అధికారులకు, ఆపై ఉన్నతాధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదు దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రిట్ పిటిషన్ నెంబర్29 779/2023 కు సంబంధించిన వ్యవహారం విచారణలో ఉన్నందున సర్వేనెంబర్ 497లో ఇతరులు ఎవరైనా లావాదేవీల వ్యవహారాలు జరిపితే క్రిమినల్ మరియు సివిల్ చర్యలు తీసుకోబడుతాయని కావలి రెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. 497, 498 సర్వే నెంబర్ లపై లోతైన విచారణ జరపాలని సదరు రైతు కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత - కమిషనర్ వెంకటేశ్వర్లు





**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరును పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు నూతనంగా బాద్యతలు స్వీకరించిన పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రధాన కాలువల్లో పేరుకు పోయిన సిల్టును తొలగిస్తున్నారు.అలాగే వీధుల్లో చెత్తా చెదారాలు లేకుండా చొరవ తీసుకుంటున్నారు.ఈ క్రమంలో భాగంగానే పట్టణంలో ఏర్పాటై ఉన్న డివైడర్ల మద్య పిచ్చి మొక్కలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉండేలా చేస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం వేళల్లో వార్డుల్లో తిరుగుతూ..చెత్తా చెదారాలు లేకుండా చూడడమే కాకుండా మురుగు కాలువల్లో సిల్టును సిబ్బందితో తొలగిస్తు న్నారు.ప్రధాన వ్యాపార కూడలి ప్రాంతాల్లో చర్యలు చేపట్టారు. సాయి బాబా మందిరం,ఆర్టీసీ డిపో,సంగం థియేటర్ కూడలి,ఆసుపత్రి రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్న డివైడర్ల మద్యలో పిచ్చి మొక్కలు మొలిచి ఉండడంతో వాటిని తొలగించే ప్రక్రియను పురపాలక సంఘం చేపట్టింది..ఏపుగా పెరిగిన మొక్కల మద్య చెత్తా చెదారాలు కూడా ఉండడంతో వాటిని శుభ్రం చేశారు.అలాగే రహదారులను చిమ్మి శుభ్రం చేస్తున్నారు.చాలా కాలం నుండి పిచ్చి మొక్కలను తొలగించక అలాగే వదిలేశారు వాటిని శుభ్రం చేసే పనిలో పడ్డారు.ఎక్కడైనా మున్సిపాలిటీ పనివారు సక్రంగా పని చేయకపోతే నాకు ఒక మిస్డ్ కాల్ ఇవ్వండి నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు .అంతేకాకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మా మున్సిపాలిటీ పనివాళ్ళు మీ ఇంటికి వస్తారు వాళ్ళ చేతికి ఆ చేతను ఇచ్చి మున్సిపాలిటీకి సహకరించమని. గూడూరు నీ క్లీన్ గూడూరుగా చేసే బాధ్యత నాది అందుకుగూడూరు ప్రజలు నాకు సహకరింవలసిందిగా తెలియజేశారు.

# టిడ్కో ఇళ్లు ఇచ్చేసి ఉంటే పేదలకు బాడుగల, అప్పుల భారం ఉండేది కాదు.



## -టీడీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజల కష్టాలు తీరుస్తాం.- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.

**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగర నియోజకవర్గం 51 వ డివిజన్ లోని కపాడిపాలెంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళుతుంటే వారు తమ కష్టాలను తెలియపరుస్తున్నారని ప్రతి ఇంట్లో ఏదో ఒక సమస్య నెలకొని ఉందని టిడిపి అధికారం చేపట్టగానే ప్రజల సమస్యలన్నీ తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరూ తమకు సొంత ఇల్లు లేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారని బాడుగలు కట్టుకోలేకపోతున్నాం అంటున్నారని, టిడ్కో ఇళ్ళ కోసం అప్పులు తెచ్చి కట్టామని చెపుతున్నారని, పేద ప్రజల కోసం కట్టిన ఇళ్లు వారికి ఇచ్చేసి ఉంటే వారి పై అప్పుల, బాడుగల భారం ఉండేది కాదని అన్నారు.టిడిపి ప్రభుత్వం రాగానే పేద ప్రజలకు ఇల్లు కేటాయిస్తామని, వారి బాధలు సమస్యలు తీర్చడానికి శతవిధాల ప్రయత్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, బాలా, కుమార్ మంగళం, జానా వాసు, ఎంబెటి సందేశ్, వాదనాల నరేష్, బండి ప్రవీణ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నెట్టరా నెట్టు హైలెస్సా.

## మొరాయించిన మున్సిపల్ వాహనం.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట నడి బజార్లో రోడ్డుకి అడ్డంగా నిలిచిపోయిన మున్సిపల్ వాహనంపదినిమిషాల వరకు కదలకపోవడంతో రోడ్డుకిరువైపులా ట్రాఫిక్ నిలిచిపోవడంతోఅక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుల్ కలుగజేసుకుని మున్సిపల్ సిబ్బందితో వాహనాన్ని నెట్టడంతో కొంచెం ముందుకు కదిలింది.నడి బజార్లో మున్సిపల్ వాహనం ఆగిపోవడంతో పోలీసులు నెట్టడం చూసి పట్టణ ప్రజలు నవ్వుకొంటున్నారు.కాలం చెల్లిన వాహనాలతో నెట్టుకు వస్తున్న నాయుడుపేట మున్సిపాలిటీ.చెత్తను తరలించడానికి ఉండేదే రెండు ట్రాక్టర్లు ఒకటేమో ఎక్కడపడితే అక్కడ ఆగిపోతుంది. ఇంకో ట్రక్ కి ఇరువైపులా రంధ్రాలు పడిపోయి చెత్త మొత్తం వీధిపాలఔతుంది.




# వీధి కుక్కల దాడిలో చిన్నారులకి గాయాలు... చోద్యం చూస్తున్న అధికారులు

**వెంకటగిరి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం పంజాం గ్రామం లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మంగళవారం ఉదయం గ్రామం లో అరుమంది పై దాడి చేసాయి అందులో ఇద్దరు చిన్నారులు ఉన్నారు.మానస 9 సంవత్సరాలు మరియు మాలతీ (10) మరియు లక్ష్మమ్మ కి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇలాంటి ఘటనలు పట్టణంలో నిత్యం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు.గాయాలుపాలైన వారు వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రథమ చికిత్స అనంతరం వైద్యాధికారి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రి కి తరలించారు.ఇకనైనా అధికారులు ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# ఏపీ ఎన్జీవో నేతల ప్రకటనలను నమ్మే స్థితిలో ఉద్యోగులు లేరు



## ఎన్నికల కోడ్ వేళ బండి నోట సమ్మె మాట హాస్యాస్పదం - ఏపీఎన్జీఓ నేత బండి శ్రీనివాసరావు

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయినందున అవసరం అయితే సమ్మె చేస్తాం అంటూ ఏపీఎన్జీఓ నేత బండి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ తెలిపారు. నెల్లూరు లో జరిగిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమాలు ఎలా చేయాలో, ఉద్యమ స్ఫూర్తి ఎలా ఉంటుందో అంగన్వాడీ సంఘాలను చూసి ఎన్జీఓ నేతలు తెలుసుకోవాలని సురేష్ బాబు సూచించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయిందన్న విషయం ప్రభుత్వ పదవీకాలం పూర్తయ్యేవరకు ఏపీఎన్జీవో నేతలకు తెలియలేదా అని ప్రశ్నించారు.పిఆర్సీ విషయంలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యోగుల ఉద్యమాన్ని నీరుగార్చిన ఘనత ఏపీ ఎన్జీవో నేతలకే దక్కుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఎన్నికల కోడ్ వచ్చే వేళ ప్రభుత్వంపై కాకుండా ఎన్నికల సంఘంపై ఉద్యమాలు చేస్తారా అని ప్రశ్నించారు. ఉద్యోగులకు ప్రభుత్వం చేయాల్సిన దానికంటే చాలా ఎక్కువే చేసిందని ,గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత బాగా చేయలేదని ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన ఏపీ ఎన్జీవో నేతలు ఇప్పుడు ప్రభుత్వం విఫలం అయ్యిందంటూ ఉద్యోగులను మరోసారి రెచ్చకొట్టే ప్రకటనలు చేయటం శోచనీయమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వంపై ఉద్యోగుల్లో ఉన్న వ్యతిరేకతను తొలగించుకొనేలా క్షేత్ర స్థాయిలో ఉద్యోగుల ఆకాంక్షలు, సమస్యలపై తమ నిఘా వ్యవస్థ(ఇంటిలిజెన్స్) ద్వారా సమాచారం సేకరించి తక్షణమే ప్రధాన పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతలు మందా బాబ్జి, రావూరి రమణయ్య,కొమ్మల కృష్ణయ్య, విడవలూరు శ్రీకాంత్, కొల్లూరు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులకు అండగా జనసేన

## - జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు.



**నెల్లూరు మేజర్ న్యూస్:**జనసేన పార్టీ వ్యాపారస్తులకు అండగా ఉంటుందని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గి శెట్టి సుజయ్ బాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పిర శ్రీనివాసులు , 50వ డివిజన్ జనసేన అధ్యక్షుడు పృథ్వి అలేఖ్ ల అద్వర్యంలో మంగళవారం నెల్లూరు నగరంలోని 50వ డివిజన్ సంత పేట నాలుగు కాళ్ళ మండపం నుంచి జనం కోసం జనసేన , బాబు షూరిటీ– భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి దుకాణం వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను సూచించే కరపత్రం ను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలో సంత పేట పేరుకే ప్రసిద్ధి చెందిందని, అక్కడ సమస్యలు మాత్రం తిష్ట వేసుకొని ఉన్నాయని అన్నారు. రోడ్ల వెంబడి ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోయిందన్నారు. కాలువల్లో మురుగు తీసిన పాపాన కనిపించడం లేదని ఆరోపించారు. పలుచోట్ల సైడ్ కాలువల నుంచి దుర్వాసన వెదజల్లుతుందని విమర్శించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కోవాలని ఆయన కో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, టీడీపీ మహిళా నాయకురాలు కప్పిర రేవతి, నగర జనసేన నాయకులు కరీం , జీవన్ అలహరి , శనివారపు అజయ్ , పవన్ , సాయి మోహన్ , సురేష్ కనగలూరు , బాలాజీ , సుల్తాన్ భాషా , షకీర్ , వెంకట్ రమణ , ఆనంద్ , షఫీ , తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డులో బాబు షూరిటి - భవిష్యత్ కి గ్యారెంటీ.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.**గూడూరు పట్టణం 3వ వార్డు సాదుపేట సెంటర్ నందు స్థానిక నాయకులు పచ్చువ నరసింహ నాయుడు, తక్కిళ్ల పాటి చంద్ర మౌళి, మైనంపాటి మోహన్ ,పచ్చువ శ్రీధర్, యాల్ల రమేష్ నాయుడు, రత్నం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా.ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలను తెలుపుతూ.చంద్రబాబుఅధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న. నియోజకవర్గ ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్ సతీమణి శ్రీమతి సంధ్యా రాణి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,బిల్లు చెంచు రామయ్య,మస్తాన్ నాయుడు ,రవీంద్ర రెడ్డి,జనార్దన్ రెడ్డి, అలీ హుస్సేన్,కోటేశ్వరరావు,మహిళలు మట్టం శ్రావణి రెడ్డి ,శైలజ,నెలటూరు సుప్రజ,సుధ,లక్ష్మీ,రేవతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో కోట్ల భూమి

### వెంకటగిరిలో రెచ్చిపోతున్న కబ్జా రాయుళ్లు...

### అక్రమార్కుల చెరలో ప్రభుత్వ, పోరంబోకు భూములు...

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు...



**వెంకటగిరి మేజర్ న్యూస్** వెంకటగిరిలో కబ్జా రాయుళ్లు రెచ్చిపోతున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే గద్దల్లా అక్కడ వాలిపోతున్నారు. అధికారులకు తాయిలాలు ఎరజూపి రికార్డులు తారుమారు చేస్తున్నారు. అటవీ పోరంబోకు, అసైన్డ్, వాగు, వంక లాంటి ఖాళీ స్థలాలు కనిపిస్తే దర్జాగా ఆక్రమించేస్తున్నారని ప్రతిపక్ష బిజెపి, జనసేన నాయకులు అన్నారు. అధికారులకు తాయిలాలు సమర్పించి వెంకటగిరి మున్సిపాలిటీలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను సొంతం చేసుకుంటున్నారని, ఇలాంటి అక్రమార్కులకు ప్రభుత్వ అధికారులు వత్తాసు పలకడం దారుణమని బిజెపి, జనసేన నాయకులు అన్నారు. పట్టణ నడి బొడ్డులో త్రిభువని సెంటర్ వద్ద 227 సర్వే నెంబర్లో ఉన్న కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా రాయుళ్లు తమ పలుకుబడి ఉపయోగించి కాజేసేందుకు సిద్ధమయ్యారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రజల ఆస్తిని కాజేయాలని చూస్తే ఇక్కడ ఎవరు చూస్తూ ఊరుకోరని బిజెపి, జనసేన నాయకులు అక్రమార్కులను హెచ్చరించారు. కళ్ళ ముందు ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమీ తెలియనట్టు నటిస్తున్నారని అధికారుల తీరుని తప్పు బట్టారు. వెంకటగిరి పట్టణం మీదుగా వెళ్లే ఏర్పేడు...నకిరేకల్ జాతీయ రహదారికి ఇరువైపులా హ్యాండ్ లూమ్ టెక్నాలజీ నుంచి రాపూరు మార్గంలో ఉన్న ఐ టి కాలేజీ వరకు ఇదే విధంగా ఆక్రమణలు చేసి పెద్ద పెద్ద కట్టడాలు నిర్మిస్తున్నా ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం సిగ్గుచేటని ప్రతిపక్షాలు మండిపడ్డాయి.

**ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోండి... మున్సిపల్ చైర్మన్ నక్కా భానుప్రియ**

ఎలాంటి అనుమతులతో సర్వే నెంబర్ 227 లో ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రయివేట్ వ్యక్తులు కట్టడాలు నిర్మిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ నక్కా భానుప్రియ డిప్యూటీ తహశీల్దార్ ని కోరారు. రెవిన్యూ రికార్డుల్లో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్న ప్రభుత్వ స్థలం ఉన్నపళంగా ఎలా ప్రయివేట్ వ్యక్తుల పరమైందని నక్కా భానుప్రియ అన్నారు. ఈ స్థలంకి సంబంధించి పూర్తి వివరాలు మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని చైర్మన్ నక్కా భానుప్రియ తెలిపారు.

**పోలయ్య కి ఇచ్చిన ప్రభుత్వ భూమి ఎలా సెటిల్మెంట్ అయింది...టి టి మణి బిజెపి నాయకులు**

గతంలో పోలయ్య అనే వ్యక్తి కి 227 సర్వే నెంబర్లో ఉన్న 5 సెంట్లు ప్రభుత్వ భూమికి పట్టా ఇచ్చారని బిజెపి నాయకులు టి టి మణి అన్నారు. పోలయ్య కి ఇచ్చిన ప్రభుత్వ పట్టా భూమి ఎలా సెటిల్మెంట్ ఆస్తిగా మారిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి అమ్మడానికి, కొనడానికి ఎవరికి అధికారం లేదని, కోట్ల రూపాయల విలువైన ప్రజా ఆస్తి కబ్జా రాయుళ్ల చేతిలోకి ఎలా వచ్చిందని, ఎవరి అండ చూసుకుని అడ్డగోలుగా కట్టడాలు నిర్మిస్తున్నారని టి టి మణి ఆరోపణలు చేశారు. కోర్టుకి ఎలాంటి పత్రాలు చూపించారు, దేన్ని ఆధారం చేసుకుని అక్రమార్కులకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందన్న విషయం తేలే వరకు ఇక్కడ ఎలాంటి కట్టడాలు నిర్మించరాదని టి టి మణి స్పష్టం చేశారు.

## టిడిపి,జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయం

### వచ్చే ఎన్నికల్లో రాక్షస పాలనకు చరమగీతం

### - జనసేన పార్టీ వీర మహిళ కస్తూరి



**రాపూరు, మేజర్ న్యూస్** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ల కూటమి అధికారంలోకి రావడం ఖాయమని జనసేన పార్టీ వీర మహిళ రాపూరు మండల అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పెంచలకోనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కస్తూరి విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద సామాన్య ప్రజలు జీవించటం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. పైగా అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపరచలేదని ఆమె ఆరోపించారు. మళ్లీ తప్పుడు వాగ్దానాలతో వస్తున్న వైకాపా నాయకులకు బుద్ధి చెప్పాలని కస్తూరి ప్రజలకు పిలుపునిచ్చారు.

## వంటేరుకు అధిష్టానం పిలుపు.

### నేడు అమరావతికి వెళ్లనున్న వంటేరు.



**కావలి మేజర్ న్యూస్:**ఉదయగిరి నియోజకవర్గం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు ఉత్కంఠంగా ఉన్నారు. నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. కావలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఉదయగిరి, కావలి నియోజకవర్గాలలో బలమైన నాయకుడు. ఆయనను విమర్శించే నాయకులు ఎవరూ ఉండరు. రెండు నియోజకవర్గాలకు ఆయనే కీలకంగా మారనున్నారు. అందుచేత సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సోమవారం రాత్రి సీఎం ఓ కార్యాలయం నుంచి వంటేరు వేణుగోపాల్ రెడ్డిని పిలిపించినట్లు విశ్వసనీయ సమాచారం ఆయన మంగళవారం అమరావతికి చేరుకొని బుధవారం సీఎం జగన్మోహన్ రెడ్డిని కలవనున్నారు. సీఎంవో కార్యాలయం నుంచి వంటేరు వేణుగోపాల్ రెడ్డికి పిలుపు రావడంతో ఆయన అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు అధికంగా ఉన్నాయని అందుకు తోడు ఈ మధ్యకాలంలో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో వంటేరు వేణుగోపాల్ రెడ్డి దూరంగా ఉన్నారని, అంతేకాకుండా నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు పలువురు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనాను సీఎంవో కార్యాలయం నుంచి వంటేరుకు పిలుపు రావడంతో ఉదయగిరి నియోజకవర్గ రాజకీయాలు ఓ మలుపు తిరుగుతున్నాయని పలువురు నాయకులు ప్రజలు చర్చించుకుంటున్నారు.

### ఫిబ్రవరి 10వ తేదీన ఆర్టీసీ కార్మికుల మెగా రక్తదానశిబిరం.




**కావలి మేజర్ న్యూస్:**రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 10వ తేదీన కావలి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం బస్టాండ్ లో బ్యానర్ ఆవిష్కరణ,రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, మనదేశంలో ప్రతీ ఏటా ఒక లక్షా నలభై వేలమంది రోడ్డు ప్రమాదాల కారణంగా చనిపోతున్నారని అన్నారు. సకాలంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్ళడంతో పాటు, రక్తం అందుబాటులో ఉంటే వారి ప్రాణాలను కాపాడవచ్చని అయన పేర్కొన్నారు. రక్తకేంద్రాలలో రక్తనిల్వలు సమృద్ధిగా ఉంచడంలో రవాణా కార్మికుల బాధ్యత కూడా ఉండాలనే భావనతో రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 10వ తేదీన ఎపియస్ ఆర్టీసీ యాజమాన్యం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తోందని డియం వివరించారు. అందులో భాగంగా కావలి డిపోలోని కార్మికులు, వారి కుటుంబసభ్యులు, అద్దె బస్సుల సిబ్బంది, బస్టాండ్ వ్యాపారులు తదితరులతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్ ) కేవీఆర్ బాబు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కె రవికుమార్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, మార్కెటింగ్ టీమ్ సభ్యులు యస్కె యం మస్తాన్ వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### కావ్య కు పట్టణ టిడిపి కమిటీ శుభాకాంక్షలు



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటీ మరియు 40 వార్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ కమిటీ నాయకులు కార్యకర్తలు మంగళవారం కావలి పట్టణములను ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ కావలి ఇంచార్జ్ కావ్యక్రిత దీని కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్కరించి బొకేలు అందజేశారు. కార్యకర్తలు తమ అభిమానాన్ని చూపారు. ప్రతి ఒక్కరిని కావ్య కృష్ణారెడ్డి ఆప్యాయంగా పలకరించి ఆలింగనం చేసుకొని ప్రతి ఒక్కరికి నేను తోడుగా ఉంటాను మీరు అండగా ఉండండి అని తెలిపారు.

### బి ఎల్ వోలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి....లేదంటే చర్యలు తీసుకుంటా...... తాహిశిల్దార్ శ్రీనివాస్ యాదవ్

**దక్కిలి మేజర్ న్యూస్:** మండలంలో అన్ని గ్రామపంచాయతీలో ఓటర్ లిస్ట్ బి ఎల్ వోలు నిష్పక్షపాతంగా ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా విధులు నిర్వహించాలని నూతన తాసిల్దారిగా జి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు.ఓటర్ లిస్ట్ నుండి ఓటర్ లేదా సంబంధిత కుటుంబ సభ్యుల అంగీకారం అనుమతి తో తొలగించాలని,క్రొత్తగా ఓటర్ నమోదుకు పరిశీలించి త్వరగా నమోదు చేయాలన్నారు.రాబోవు ఎన్నికలలో రెవిన్యూ, పోలీస్, ప్రజల సహకారం తో సజావుగా జరగడానికి అందరం కలిసి పని చేద్దామన్నారు.